క్లుప్తంగా

ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

చౌటుప్పల్ : ఉపాధిహామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని చిన్న కొండూర్ గ్రామంలో సోమవారం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.600 చెల్లించాలని, 200 పని దినాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో బొజ్జ బాలయ్య, బోయ యాదయ్య, రాపోలు పద్మ, నత్తి నరేష్, ఐత రాజు సంతోష, దేవరకొండ బాలమ్మ, ఎం డి.ఫాతిమ, గండర పార్వతి, బాతరాజు సాలమ్మ, బక్క బుచ్చమ్మ, లచ్చమ్మ, సుగుణమ్మ, రాదమ్మ, యాదమ్మ పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్‌కు వినతి



వినతిపత్రం అందజేస్తున్న అఖిలపక్ష నాయకులు

మునుగోడు : రెవెన్యూ, మైనింగ్ శాఖల నుంచి అనుమతులు లేకుండా కిష్టాపురం గ్రామంలోని ఫార్మా కంపెనీలోకి మట్టిని తరలిస్తుండగా పట్టుబడిన వాహనాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో సోమవారం అదనపు కలెక్టర్ కుష్బూగుప్తాతో పాటు మైనింగ్ ఏజీలకు వినతిపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు బీమనపల్లి సైదులు, పోలగోని సైదులు, కైలాష్, బోయ వెంకన్న, గోపాల్, శ్రీను పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రిలే దీక్షలకు మద్దతు



దీక్షల్లో కూర్చున్న రెడ్డి సంఘం నాయకులు

మునుగోడు : మండల పరిధిలోని కిష్టాపురం గ్రామంలో నిర్మిస్తున్న ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం 18వ రోజుకు చేరాయి. ఈ దీక్షలకు రెడ్డి సంఘం నాయకులు మద్దతు తెలిపారు. రెడ్డి సంఘం అధ్యక్షుడు పోగుల సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ బీమనపల్లి సైదులు, నందిపాటి వెంకన్న, బైరెడ్డి యాదిరెడ్డి, నర్సిరెడ్డి, భూపాల్ రెడ్డి, తుమ్మలూరి యాదగిరిరెడ్డి, నాగిరెడ్డి, సురేందర్‌రెడ్డి, అనంతరెడ్డి, మాధవరెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి



వినతిపత్రం అందజేస్తున్న రాజశేఖర్‌రెడ్డి

చౌటుప్పల్ : మండల పరిధిలోని ఆరెగూడెం గ్రామంలో కబ్జాకు గురవుతున్న గ్రామపంచాయతీకి సంబంధించిన రెండెకరాల భూమిని కాపాడాలని కోరుతూ వార్డు మెంబర్ మునగాల రాజశేఖర్‌రెడ్డి సోమవారం కలెక్టరేట్ నిర్వహించిన గ్రీవెన్స్‌లో వినతిపత్రం అందజేశారు. శ్రీ రఘుదత్త ప్రాజెక్ట్ పేరిట ఏర్పాటు చేసిన వెంచర్‌లో కబ్జాకు గురవుతున్న గ్రామ పంచాయతీకి కేటాయించిన రెండెకరాల స్థలాన్ని తిరిగి పంచాయతీకి కేటాయించాలని విన్నవించారు. అదే విధంగా 65వ నెంబర్ జాతీయ రహదారి నుంచి ఆరెగూడెం వరకు ఉన్న నక్షాబాటను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని, తిరిగి నక్షాబాటను పునరుద్ధరించాలని వినతిపత్రంలో కోరారు.

బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

నాంపల్లి : బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. నాంపల్లి మండల కేంద్రంలోని నాగులమ్మ చెరువు సమీపంలో బస్టాండ్ నిర్మాణానికి సోమవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. సీడీఎఫ్ నిధులతో త్వరలోనే బస్టాండ్ పూర్తి చేస్తామని అన్నారు. అనంతరం పాత తాలుకా కేంద్రమైన నాంపల్లిని రెవెన్యూ డివిజన్‌గా చేయాలని, 100 పడకల ఆస్పత్రి మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు అఖిలపక్ష నాయకులు వినతి పత్రం అందజేశారు. ముందుగా ఎమ్మెల్యే మండల కేంద్రంలోని ప్రధాన వీధుల్లో పర్యటించారు. స్థానిక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. రైతులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకొని లారీలను వెంటనే పంపించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత, జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ కుంభం విజయ, మాల్ మార్కెట్ చైర్మన్ దంటు జగదీశ్, డైరెక్టర్లు కడారి శ్రీశైలం, నడింపల్లి యాదయ్య, రైతు బంధు కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, గుమ్మడపు నర్సింహారావు, ఇట్టెం వెంకట్‌రెడ్డి, పానగంటి వెంకన్నగౌడ్, గాలెంక గురుపాదం, గజ్జల శివారెడ్డి, కృష్ణారెడ్డి, పాండు, కొండయ్య, సర్దార్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉపకేంద్రాల్లో సమస్యల తిష్ట

- సబ్‌స్టేషన్లలో పాడైపోయిన పలు పరికరాలు
- ప్రహరీలు లేక చుట్టూ పెరిగిన కంపచెట్లు
- భయం భయంగా విధులు నిర్వహిస్తున్న ఆపరేటర్లు



పల్లెర్ల విద్యుత్ సబ్ స్టేషన్ చుట్టూ పెరిగిన కంపచెట్లు

ఆత్మకూరు(ఎం): నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంలో కీలకమైన విద్యుత్ ఉపకేంద్రాల్లో సమస్యలు తిష్టవేశాయి. విద్యుత్ సమస్యలు వస్తే తక్షణమే స్పందిస్తామని చెబుతున్న విద్యుత్ ఉన్నతాధికారులు సబ్‌స్టేషన్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించకపోవడం, మరమ్మతులు చేయకపోవడంతో అవి నానాటికీ కునారిల్లుతున్నాయి. కనీస వసతులు లేక ఇబ్బందులు పడుతూ సబ్ స్టేషన్ ఆపరేటర్లు విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. మండలంలో పల్లెర్ల, కప్రాయపల్లి, ఆత్మకూరు (ఎం)లలో 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌లు ఉన్నాయి. ఆత్మకూరు(ఎం), పల్లెర్ల గ్రామాల్లో 15 సంవత్సరాల కిత్రం ఏర్పాటు చేయగా కప్రాయపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ఆరేళ్ల క్రితం ఏర్పాటు చేశారు. సబ్‌స్టేషన్లు ప్రారంభించిన నాటి నుంచి నేటి వరకు వాటి మరమ్మతులు చేపట్టలేదు.

వెంటాడుతున్న సమస్యలు..

ఆయా సబ్ స్టేషన్లలో ప్రధానంగా ఫీడర్‌లకు విద్యుత్ సరఫరా చేసే మేల్, ఫిమేల్ పరికరాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. విద్యుత్ సరఫరా కోసం ఫీడర్లు మార్చేటప్పుడు మేల్, ఫిమేల్ పరికరాలు ఒకదానిలో ఒకటి కూర్చోకపోవడంతో అక్కడ మంటలు వ్యాపిస్తున్నాయి. దీంతో షిఫ్ట్ ఆపరేటర్లు కర్రతో వాటిని సరి చేసి కూర్చోబెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. అలాగే యార్డులందు చుట్టుపక్కల ఉండే లైట్లు వెలగకపోవడంతో సబ్‌స్టేషన్లు అంధకారంలో మగ్గిపోతున్నాయి. రాత్రి వేళ సెల్‌ఫోన్ లైటు వెలుగులోనే మరమ్మతులు చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఫ్లాట్‌ఫాంలలో కంకర పూర్తిగా కొట్టుకుపోవడం, ప్రహరీలు లేకపోవడం, చుట్టు కంపచెట్లు పెరగడంతో విషసర్పాలు సబ్‌స్టేషన్‌లోకి వస్తున్నాయి. దీంతో షిఫ్ట్ ఆపరేటర్లు భయంభయంగా విధులు నిర్వహిస్తున్నారు. దీనికి తోడు సిబ్బంది కొరత ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సబ్ స్టేషన్లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

నిధులు మంజూరు చేయాలి



పల్లెర్లలో సుమారు 15 సంవత్సరాల క్రితం సబ్ స్టేషన్ ప్రారంభించారు. ఇంత వరకు ఒక్క రూపాయి సబ్ స్టేషన్ అభివృద్ధికి కేటాయించలేదు. సబ్ స్టేషన్‌లో అనేక సమస్యలు ఉన్నాయి. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాం.

–నాయిని నర్సింహారెడ్డి, సర్పంచ్, పల్లెర్ల.

ప్రహరీ నిర్మించాలి



సబ్ స్టేషన్‌కు ప్రహరీ లేదు. రాత్రి వేళల్లో విషసర్పాలు వస్తుండడంతో ఆపరేటర్‌లు విధులు నిర్వహించాలంటే భయపడుతున్నారు. ప్రభుత్వం వెంటనే సబ్ స్టేషన్‌ల ఆధునీకరణకు నిధులు మంజూరు చేయాలని కోరుతున్నాం.

– జన్నాయికోడె నగేష్, సర్పంచ్, ఆత్మకూరు(ఎం)

ప్రతిపాదనలు పంపాం

ఆత్మకూరు(ఎం) సబ్ స్టేషన్‌కు చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేయడానికి అనుమతులు వచ్చాయి. కప్రాయపల్లి, పల్లెర్ల సబ్ స్టేషన్‌ల అభివృద్ధి చేయడానికి నిధుల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదలను పంపించాం.

–కె. ప్రభాకర్‌రెడ్డి, విద్యుత్ ఏఈ

సీఎం కేసీఆర్ కార్మికుల పక్షపాతి



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మున్సిపల్ కార్మికులు

భూదాన్‌పోచంపల్లి : సీఎం కేసీఆర్ కార్మికుల పక్షపాతి అని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్(బీఆర్టీయూ) మున్సిపల్ రాష్ట్ర అధ్యక్షుడు సిల్వేరు ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి అన్నారు. మున్సిపల్ కార్మికుల వేతనాన్ని రూ.1000లు పెంచినందుకు హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం పట్టణకేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల శ్రమను గుర్తించి వేతనాలను పెంచిదన్నారు వేతనాలను పెంచిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, రావుల సంతోష, బీఆర్‌టీయూ మున్సిపల్ అధ్యక్షుడు కుక్క నరేశ్, కౌన్సిలర్లు చక్రపాణి, కర్నాటి రవి, గుండు మధు, మల్లారెడ్డి, దేవరాయ కుమార్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సీత వెంకటేశం, కార్యదర్శి గునిగంటి మల్లేశ్, మున్సిపల్ కార్మికులు ముత్తమ్మ, బుచ్చమ్మ, లింగయ్య, జంగయ్య, భిక్షపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం ప్రారంభం



భువనగిరి : కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ నరాల నిర్మల

భువనగిరి : మండలంలోని బండసోమారం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని సోమవారం ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రతి ఒక్కరూ కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బీరు మల్లయ్య, సర్పంచ్ నానం పద్మ, ఎంపీటీసీ బోక్క కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు కంటివెలుగు శిబిరం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పెద్దరావులపల్లి గ్రామంలో మంగళవారం కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించనున్నట్లు మండల వైద్యాధికారి యాదగిరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

భారత రాజ్యాంగ గ్రంథాన్ని ఉచితంగా అందజేయాలి



వలిగొండ : తహసీల్దార్ గణేష్ నాయక్‌కు వినతి పత్రం అందజేస్తున్న డీఎస్పీ నాయకులు



సంస్థాన్ నారాయణపురం : వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

వలిగొండ : భారత రాజ్యాంగ గ్రంథాన్ని ప్రతి పౌరుడికి ఉచితంగా అందజేయాలని డీఎస్పీ మండల అధ్యక్షుడు ఎర్ర రాకేష్ మహారాజ్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గణేష్ నాయక్ కు వినతి పత్రం అందజేసి మాట్లాడా బడుగు, బలహీనవర్గాల ప్రజలు రాజ్యాంగం ద్వారనే లబ్ధిపొందుతున్నారన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యతతో రాజ్యాంగాన్ని ప్రతిఒక్కరికి అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయిని యాదగిరి, గోపాల్, నల్ల నరేందర్ మహారాజ్, సురేష్ మహారాజ్, ప్రవీణ్, పరశురాం, స్వామి, నవీన్ వెంకటేష్ ,మురళి, నందికేశ్వర్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : భారత రాజ్యాంగాన్ని ప్రతి పౌరుడికి ఉచితంగా అందజేయాలని కోరుతూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గాలయ్య, సాయికుమార్, నరేష్, వినోద్, నరేందర్, నరేష్, మహేష్, శ్రీకాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: భారత రాజ్యాంగాన్ని ఉచితంగా అందించాలని కోరుతూ ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ శ్రీనివాస్‌రాజుకు వినతి పత్రం అందజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించకపోతే పోరాటం చేస్తామన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు సంజీవ, లింగస్వామి, శాంతికుమార్, సాయికుమార్, సందీప్, సురేష్, సైదులు, రాజు, నగేష్, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

ఆలేరులో బీజేపీ జెండా ఎగరడం ఖాయం



పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న పడాల శ్రీనివాస్

తుర్కపల్లి: రాబోయే ఎన్నికల్లో ఆలేరు నియోజవర్గంలో బీజేపీ జెండా ఎగరడం ఖాయమని బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనివాస్ అన్నారు. సోమవారం మండలంలోని దయ్యబండ తండాకు చెందిన పలువురు నాయకులు వివిధ పార్టీల నుంచి బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారిని బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. బీజేపీలో చేరిన వారిలో పాల డైరీ మాజీ చైర్మన్ వాంకుడోత్ గణేశ్, నవీన్ , పాండు, లచ్చు, బానియా, వెంకటేశ్, శ్రీనివాస్, రాజు, మహేందర్, నర్సింహులు, సురేశ్, లింగ ఉన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ లలితా శ్రీనివాస్, సాయికుమార్, లచ్చిరాం, రాము తదితరులు పాల్గొన్నారు.

యువ సంఘర్షణ సభకు తరలిన నాయకులు



భువనగిరిటౌన్: జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : హైదరాబాద్‌లో సోమవారం నిర్వహించిన యువ సంఘర్షణ సభకు పట్టణానికి చెందిన పలువురు నాయకులు ర్యాలీగా తరలివెళ్లారు. ర్యాలీని డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్‌అసెంబ్లీ అధ్యక్షులు ఎండీ అవైస్‌చిస్తీ, ముచ్చల మనోజ్‌కుమార్, గిరీష్, రాజు, మహేందర్, ఫయాజ్, శ్రీలత పాల్గొన్నారు.

రామన్నపేట : సరూర్‌నగర్‌లో సోమవారం నిర్వహించిన నిరుద్యోగ సంఘర్షణ సభకు రామన్నపేట నుంచి కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. సభకు వెళ్లినవారిలో సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మిర్యాల మల్లేశం, సాల్వేరు అశోక్, ఎండీ జమీరొద్దీన్, తాటిపాముల శేఖర్, మంచిరాజు శరత్ చందర్, పున్న వెంకటేశం, ఎస్. జంగయ్య ఉన్నారు.

బీబీనగర్: హైదరాబాద్‌లోని నిర్వహించిన యువ సంఘర్షణ సభకు సోమవారం మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు తరలి వెళ్లారు. తరలివెళ్లిన వారిలో యువజన కాంగ్రెస్ నాయకులు బద్దం వాసుదేవ్ రెడ్డి, నిఖిల్‌రెడ్డి, శివ, శరత్, రాఘవేందర్, శ్రీకాంత్, మధు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



మోత్కూరు : సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



భూదాన్‌పోచంపల్లి : ఎల్‌ఓసీ అందజేస్తున్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన బరిగెల సాయిరామ్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరు చేయించిన రూ.60వేల చెక్కును కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సోమవారం హైదరాబాద్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కడియం రామచంద్రయ్య, రాధారపు మల్లేషం, గోర్ల నరేందర్, గూడె మధుసూదన్, బరిగెల రామనర్సింహ, పబ్బు రవి, గూదె మధుసూదన్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ధర్మారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మహ్మద్ ఫయాజ్‌కు మంజూరైన రూ.లక్ష ఎల్‌ఓసీని సోమవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, సర్పంచుల ఫోరమ్ మండల అధ్యక్షుడు సామ రవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ సుర్వి కాటంరాజు, సుర్వి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

బీఎస్పీకి మాదిగలు దూరంగా ఉండాలి

మర్రిగూడ : ఎస్సీ వర్గీకరణ ఉద్యమాన్ని వ్యతిరేకిస్తున్న బీఎస్పీకి మాదిగలు దూరంగా ఉండాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ ఇరిగి శ్రీశైలం అన్నారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడారు. మాదిగ జాతి ఆకాంక్షలను మాయావతికి వినిపించడంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విఫలమయ్యారని అన్నారు. బీఎస్పీని నమ్మి మోసపోవద్దన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గ్యార శ్రీనివాస్, జిల్లా తిరుమలేష్, రమేష్, వడ్డె రంజిత్ ఉన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



ఆలేరురూరల్ : తహసీల్దార్ రామకృష్ణకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



యాదగిరిగుట్ట : తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

యాదగిరిగుట్ట: పంట నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి, జిల్లా అధ్యక్షులు కల్లెపు అడవయ్య మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం పండించిన పంట చేతికి వచ్చే సమయానికి వడగళ్ల వర్షాలు రైతులను నట్టేట ముంచుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇక్కిరి సహదేవ్, మామిడాల సోమయ్య, నేరేడు స్వామి, పంజాల మురళి, వడ్లకొండ నాగరాజు, మామిడాల బాలమల్లేష్, నాగరాజు, సిద్దేశ్వర్, పోశయ్య, లక్ష్మణ్, ఇక్కిరి సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

ఆలేరురూరల్ : ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్దన్ అన్నారు. తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తడిసిన ధాన్యాన్ని కొర్రీలు లేకుండా అధికారులు కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు, గన్నీ బ్యాగులు, లారీలు, రావడం లేదన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. రైతుల విషయంలో కేంద్ర ప్రభుత్వం ప్రేక్షక పాత్ర వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సుంచు యాకూబ్, ప్రధాన కార్యదర్శి చిరబోయిన రాజయ్య, నాయకులు బేజాడి కుమార్, బర్మ బాబు, అంజయ్య, బాలనర్సయ్య, రామచంద్రు, మైసయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులపై మొండి వైఖరి వీడాలి



సమ్మెకు మద్దుతు తెలిపి మాట్లాడుతున్న సీపీఐ మండల కార్యదర్శి దుర్గయ్య

తుర్కపల్లి: గ్రామ పంచాయతీ కార్మికులపై ప్రభుత్వం మొండి వైఖరి వీడాలని సీపీఐ మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికులు తలపెట్టిన నిరవధిక సమ్మెకు సోమవారం ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు పల్లెపాటి లక్ష్మీనర్సయ్య, ఉపాధ్యక్షుడు రాజు, ప్రధాన కార్యదర్శి కసిరబోయిన శ్రీశైలం, ప్రచారం కార్యదర్శి ఎరుకల స్వామిగౌడ్, శేఖర్, ప్రశాంతి, యాదమ్మ, రేణుక, అనిత, క్రిష్ణ, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



యాదగిరిగుట్ట : కేక్ కట్ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, విప్ సునీత

యాదగిరిగుట్ట: పట్టణంలోని వైకుంతద్వారం వద్ద సోమవారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తన సతీమణి ప్రభుత్వ విప్ గొంగిడి సునీతతో కలిసి ఆయన కేక్ కట్ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజా సేవకే తన జీవితం అంకితమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు, పట్టణ అధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, పాపట్ల నరహరి, శ్రీనివాస్‌గౌడ్, మారెడ్డి కొండల్‌రెడ్డి, బూడిద సురేందర్, నాగరాజు, మమత, వాణి భరత్, అజ్జు, సతీష్, వెంకటయ్యగౌడ్ పాల్గొన్నారు. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిలు దర్శించుకుని పూజలు చేశారు. గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి దంపతులకు ఆచార్యులు ఆశీర్వచనం చేశారు.

వంగపల్లిలో..

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని వంగపల్లి గ్రామంలో సోమవారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని వృద్ధులకు ఆయన చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్ గౌడ్, జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, రేపాక స్వామి, ఎంపీటీసీ రేపాక మౌనిక, జహంగీర్ గౌడ్, అజ్జు, క్రిష్ణస్వామి, రాజీవ్ గౌడ్, రాజు గౌడ్, లక్ష్మణ్‌పాల్గొన్నారు.

రాజాపేట : డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం బీఆర్ఎస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రఘునాథపురంలో పారిశుద్ధ్య కార్మికులకు, వృద్ధులకు శాలువాలు పంపిణీ చేశారు, కాశాల్ల ఉపేందర్ రైతులకు మజ్జిగ ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, రామనర్సయ్య, దశరథగౌడ్, కోరె భిక్షపతి, యాస ఇంద్రారెడ్డి, ఉప్పలయ్య యాదవ్, రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండల కేంద్రంలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆలేరు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం, మున్సిపల్ చైర్మన్ శంకరయ్య, వైస్ చైర్మన్ మాధవి, దాసి సంతోష్, బాలస్వామి, బేతిరాములు, చింతకింది మురళి, వెంకటేష్, సంపత్, రమణరెడ్డి, వెంకటేష్, నర్సింహులు పాల్గొన్నారు.

గుండాల : డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎం.డీ.ఖలీల్, ఎంపీపీ తాండ్ర అమరావతి, వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, షర్ఫోద్దీన్, శ్రీనివాస్, యాదలక్ష్మి, అబ్బులు, మహేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉచిత రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, బొట్ల యాదయ్య, ఇల్లందుల మల్లేష్‌గౌడ్, బీస కృష్ణంరాజు, పన్నాల నవీన్‌రెడ్డి, మల్లేష్‌యాదవ్, వెంకటేష్ పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

బొమ్మలరామారం : టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ సుధీర్ రెడ్డి, మచ్చ శ్రీనివాస్ గౌడ్, ప్యాక్స్ చైర్మన్ బాల్ నర్సింహ, వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, వైస్ చైర్మన్ కుషంగల సత్యనారాయణ, కొండోజు ఆంజనేయులు, కట్టా శ్రీకాంత్ గౌడ్, కుక్కదువ్వు ఉపేందర్, జూపల్లి భరత్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండల కేంద్రంలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహ రెడ్డి, నర్సింహులు, సర్పంచ్‌లు కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, ఆంజనేయులు, సురేశ్, సత్యనారాయణ, మల్లప్ప, అమల బాలకృష్ణ, ఎంపీటీసీ కరుణాకర్, నవీన్, తేజస్వీ నిఖిల్, బద్దూనాయక్, మంజుల, పరమేశ్‌యాదవ్, కరుణాకర్‌రెడ్డి, రాజయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

15నుంచి క్రీడా పోటీలు

చౌటుప్పల్ : ఈనెల 15 నుంచి 17 వరకు చీఫ్ మినిస్టర్ కప్ –2023 క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సందీప్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. . పట్టణ కేంద్రంలోని మినీస్టేడీయంలో అథ్లెటిక్, పుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ విభాగాల్లో పోటీలు ఉంటాయన్నారు. పోటీల్లో పాల్గొనే వారు ఆధార్ ధ్రువీకరణతో తమ తమ గ్రామాల్లోని పంచాయతీకార్యదర్శుల వద్ద ఈ నెల 12లోపు పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పోటీల్లో గెలుపొందిన వారిని జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సంస్థాన్ నారాయణపురం: ఈ నెల 15 నుంచి 17వరకు మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో యువత పాల్గొనాలని స్పోర్ట్స్ క్లబ్ మండల అధ్యక్షుడు చిలువేరు సైదులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడల్లో పాల్గోనేవారు 15నుంచి 36సంవత్సరాల వయస్సు కల్గి ఉండాలన్నారు. గెలిచిన వారికి జిల్లా స్థాయికి ఎంపిక చేయడంతో పాటు మెరిట్ ధ్రువీకరణ పత్రం అందజేస్తామన్నారు.

వర్రె రాఘవులుకు నివాళి



నివాళులర్పిస్తున్న ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, తదితరులు

మోత్కూరు : మండలంలోని సదర్శాపురం గ్రామంలో ఉత్తమ ఉపాధ్యాయుడు వర్రె రాఘవులు ద్వితీయ వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, సమాచార హక్కు శాఖ ఉమ్మడి రాష్ట్ర మాజీ ప్రధాన కమిషనర్ డాక్టర్ వర్రె వెంకటేశ్వర్లు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాఘవులు ఎక్కడ పని చేసినా ఆ పాఠశాల అభివృద్ధికి కృషి చేసేవాడని అన్నారు. ఆయన స్మారక భవనానికి తన ఎంపీ నిధుల నుండి రూ.5 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ పీజీఆర్ఆర్ సెంటర్ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ వి.బి.నరసింహ, స్థానిక సర్పంచ్ వర్రె కవితాశ్రీనివాస్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె

ఆత్మకూరు(ఎం): తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మండల కేంద్రంలో చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం కొనసాగింది. సమ్మెలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు అంబోజు శేఖర్, సోలిపురం దామోదర్‌రెడ్డి, స్వాతి, మేడి స్వామి, విఘ్నేష్, పృథ్వీరాజ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని పలువురు కార్యదర్శులు అన్నారు. ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మెలో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కుశంగల భాను, హనుమాన్, వెంకటరమణ, పద్మజ సురేంద్ర నాథ్,రమాదేవి,స్వప్న, మల్లేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.